


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 5 ఏప్రిల్ 2025 6 పేజీలు




సన్నబియ్యం పంపిణీనీ

# పకడ్బందీగా పర్యవేక్షించాలి

- అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రతి నెల సకాలంలో సజావుగా పంపిణీ జరగాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**





దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నబియ్యం పంపిణీపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన వారు కూడా నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం చేయాలనే బృహ త్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. సుమారు 13వేల కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ, పేద కుటుంబాల కోసం ఈ పథకాన్ని చేపట్టిందని అన్నారు. ఈ పథకం ద్వారా 'ఆహార భద్రత'ను ఆచరణాత్మక రూపంలో కల్పించినట్లు అయ్యిందని, రాష్ట్రంలోని సుమారు 80 నుండి 84 శాతం మంది నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం (మిగతా 2లో)

శ్రీ రామ నవమి వేడుకలకు


# విస్తృత ఏర్పాట్లు

- అభిజిత్ లగ్న ముహూర్తంలో సీతారాముల కళ్యాణం..!
- ఆలయ ధర్మకర్తలు సిద్ది వారి పరివారం ...!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని అత్యంత పురాతనమైన రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు స్థానిక ఆలయ కమిటీ, సిద్ధి వారి పరివారం, విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి ఏటా శ్రీరామనవమి నీ పపురస్కరించుకొనిఆలయంకు రంగులు వేసి (మిగతా 2లో)





# పేదలకు గొప్ప వరం సన్నబియ్యం పథకం

- వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య బీర్కూర్**



పేదలకు గొప్ప వరం సన్న బియ్యం పథకం అమలు చేయడం అని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజు రైతునగర్ గ్రామంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. పోచారం మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కోసం ప్రతి ఒక్క నిరుపేద కుటుంబంలో తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం (మిగతా 2లో)

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌర సరఫరాలు, సహకార శాఖాధికారులు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభి వృద్ధి అధికారులతో సమావేశం(మిగతా 2లో)



ధాన్యం సేకరణ వివరాలను రికార్డులో

# పక్కాగా నమోదు చేయాలి

- రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలి
- నమోదు చేయకపోవడంతో తీరుపై అసంతృప్తి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య రెంజల్**



కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిష్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం రెంజల్ మండలం దూపల్లి, దండిగుట్ట, రెంజల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజు ఎంత పరిమాణంలో వరి ధాన్యం సేకరిసున్నారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం రైస్ మిల్లులకు పంపించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దూపల్లి, దండిగుట్ట కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లలో వివరాలు సరిగా నమోదు చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. రిజిస్టంలో విధిగా వివరాలు రాయాలని, రైతులకు కూడా ధాన్యం రకం, ఎంత పరిమాణంలో వారి నుండి ధాన్యం సేకరించన, తదితర వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని ఆదేశించారు. ట్రక్ షీట్లు వచ్చిన వెంటనే, ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో(మిగతా 2లో)



# సన్నబియ్యం పంపిణీని పకడ్బందీగా పర్యవేక్షించాలి

(మొదటి పేజి తరువాయి)

అందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. దీని ఔన్నత్యాన్ని గుర్తిస్తూ, అన్ని జిల్లాలలో ప్రతీనెలా సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఇదివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా బియ్యం సరఫరా చేశాయని, 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి అన్నారు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ విజయవంతం అవుతోందని, ప్రజలు సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. కాగా, రేషన్ దుకాణాలకు బియ్యం నిల్వలు సకాలంలో చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో కూడిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రేషన్ డీలర్ వద్ద ఆహార భద్రత కార్డుల లోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా పూర్తి స్థాయిలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు హాజరు కానున్నారని, ఈ సందర్భంగా సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి సీఎం భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం పథకం ప్రాముఖ్యతను చాటేలా జిల్లాలలో కూడా వీలైతే ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిరుపేదల ఇళ్లలో, కాలనీల్లో వారితో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ వివరాలను రికార్డులో పక్కాగా నమోదు చేయాలి

(మొదటి పేజి తరువాయి)

బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్ని బ్యాగులు, గ్రెయిన్ క్యాలీపర్లు, మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సీజన్ లోనే తొలిసారి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఐకేపీ మహిళా సంఘాలకు ధాన్యం సేకరణ ప్రక్రియలో సహకారం అందించాలని సొసైటీల సీఈఓ లకు సూచించారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ త్వరత్వరగా జరగాలని, హమాలీల కొరత, లారీల కొరత, గని బ్యాగుల కొరత తలెత్తకుండా, ప్రణాళికాబద్ధంగా చేయాలన్నారు. ధాన్యం తూకంలో తేడాలు లేకుండా పారదర్శకత పాటించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపరిచిన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పూర్తిస్థాయి మద్దతు ధర పొందాలని అన్నారు. రబీ సీజన్ ధాన్యం సేకరణ కోసం ఈసారి జిల్లాలో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 100 వరకు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. వరి కోతలు పూర్తయ్యి, ధాన్యం దిగుబడులు రావడం ప్రారంభం అవుతున్న విధంగా ఆయా ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈసారి సుమారు యాభై శాతం వరకు కేంద్రాలను ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే, వెంటనే తూకం జరిపి, నిర్దేశిత రైస్ మిల్లులకు పంపడం జరుగుతోందని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, డీపీఎం సాయిలు, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఆర్ ఐ రవికుమార్, ఐకేపీ ఏపీఎం చిన్నయ్య,సింగల్ విండో చైర్మన్ మొహినోద్దీన్, సొసైటీ కార్యదర్శి ఇంద్రసేన్, ఐకెపి సిబ్బంది, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.



## బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలు అరెస్ట్

### - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

సూర్య - మోపాల్

నిజామాబాద్ జిల్లాలో ఈజీ మనీకి అలవాటు పడి బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలను అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందుతుల వివరాలను వెల్లడించారు. ముజీబ్ ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పక్క సమాచారంతో ఐదో టౌన్ సిబ్బంది తనిఖీ చేసారని తెలిపారు. సెల్ ఫోన్ బెట్టింగ్ సంబందించిన ఆధారాలు ఉండడంతో షేక్ ముజీబ్ తో పాటు షేక్ నదీమ్, షేక్ జునైద్, షేక్ సోహాన్ లను, అరెస్ట్ చేసినట్లు చేప్పారు. మరో నలుగురు షేకిల్, నజీబ్, సచిన్, రమేష్, పరరిలో ఉన్నట్లు పెర్కన్నారు. సాలూర మండల కేంద్రానికి చెందిన షకీల్ నాందేడ్ లో నివాసముంటున్న సచిన్ అనే వ్యక్తి తో పరిచయం ఏర్పడి బెట్టింగ్ కు సంబందించిన ఆన్ లైన్ వివరాలను తెలుసుకొని ఏజెంట్ గా చేరాడు. ఇలా సచిన్ నుంచి యుజర్ ఐడీ, పాస్వర్డ్ తీసుకోని వీలైనంత మందిని బెట్టింగ్ పట్ల ఆకర్శితులను చేసారన్నారు.పలు వెబ్ సైట్ ల వివరాలు ఏజెంట్ ద్వారా ఎంపిక చేసిన వ్యక్తులకు యుజర్ ఐడి పాస్ వార్డ్ ఇచ్చారన్నారు కాని అందులో విత్ డ్రా చేయలేక పలువురు మోసపోయారని సీపీ తెలిపారు. సుమారు వెయ్యి మంది అమాయకులను బెట్టింగ్ అప్ లో దించారాని, మాస్టర్ ద్వారా ఏజెంట్ ముజీబ్ 7శాతం కమిషన్ పొందినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. బాధితుల నుంచి రూ. 50 వెల నగదు, ఐదు సెల్ ఫోన్లు, బ్యాంక్ పాస్ బుక్ లు, క్రెడిట్, డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో ఏసీబీ రాజా వెంకట్ రెడ్డి, నార్త్ రూరల్ సీఐ, శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఐదో టౌన్ ఎసైలు, గంగాధర్, లక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు గొప్ప వరం సన్నబియ్యం పథకం..

(మొదటి పేజి తరువాయి)

అభినందనీయం అని అన్ని రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం దూసుకు పోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తాసిల్దార్ లతా, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ రఘు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు,మాజీ సర్పంచ్ మద్దినేని నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ సందీప్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### - ఎస్సై రంజిత్

### - పద్మాజివాడి చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి /సదాశివ నగర్



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సదాశివ నగర్ ఎస్సై రంజిత్ అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని పద్మాజివాడి చౌరస్తా వద్ద 44. వ జాతీయ రహదారిపై ఏఆర్ సిబ్బంది తో కలిసి ఆయన వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా వాహనదారులకు పలు సూచనలు చేసి మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ,ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని సూచించారు .వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యపు ప్రయాణం, అతివేగం ,రాంగ్ రూట్, త్రిబుల్ రైడింగ్ వంటి ప్రయాణాలు చేస్తే శిక్షలు తప్పవని అన్నారు .అలాగే వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని హితబోధ చేశారు.వాహన తనిఖీల్లో ఏఆర్ సిబ్బంది, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజి తరువాయి)

తీర్చిదిద్దుతున్నారు కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం స్వామివారి ఉత్సవాల్లో భాగంగా రథ సప్తమి సందర్భంగా రథాన్ని అందంగా ముస్తాబు . చేయించారు. దీంతో ఈ సంవత్సరం సీతారాముల కళ్యాణం ను అత్యంత వైభవ పేతంగా నిర్వహించేందుకు సిద్ధి వారి పరివారం ఏర్పాట్ల లో నిమగ్నమయ్యారు. ఆదివారం సీతారాముల కళ్యాణం, సోమవారం సాయంత్రం ఎడ్ల బండ్ల ప్రదర్శన, బుధవారం వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణుని కళ్యాణోత్సవం, శుక్రవారం రాత్రి రథోత్సవం ఘనంగా జరుపుతారని సిద్ధి వారి పరివారం ఐన సిద్ధి రామకిషన్ గుప్త, సిద్ధి రాజేశ్వర్ గుప్త, సిద్ధి శంకర్ గుప్త లు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు వారు మాట్లాడుతూ ఈనెల 6న ఆదివారం ఉదయం 6 గంటల నుండి పంచామృతాములచే కార్యక్రమాలు నిర్వహిస్తారని అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వేద బ్రాహ్మణులచే జరిపిస్తారని తెలిపారు శ్రీ రామనవమి పర్వదినాన ఉదయం ఆలయంలోని లక్ష్మణ, సహిత, సీతారా మచంద్ర, మూల విరాట్టులకు పంచామృత అభిషేకాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు పూజల అనంతరం భక్తులకు దర్శనాన్ని కల్పించనున్నారు. అభిజిత్ లగ్న ముహూర్తంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేస్తున్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం ముత్తయిదువలు, సువాసినిల ఆధ్వర్యంలో మంగళ హారతులు, ఊరేగింపు, రథోత్సవం, హోమం నిర్వహిస్తారు. తర్వాత స్వామివారి రథోత్సవాన్ని పట్టణ ప్రధాన రహదారి లో ఊరేగింపుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్ధి వారి పరివారం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఆలయ ధర్మకర్తలు సిద్ధి పరివారం సిద్ధి రామకిషన్ గుప్తా, సిద్ధి రాజేశ్వర్ గుప్తా, సిద్ధిశంకర్ గుప్తా లు, తెలిపారు

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

(మొదటి పేజి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి వరకు 33 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని, ఇప్పటి వరకు 686 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అవసరమైన టార్పాలిన్, తూకం మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, క్యాలీ పర్స్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యంను ఆయా మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులకు ఇబ్బందులు తేలెత్తకుండా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో 15 జొన్నలు కోనుగోళ్లకు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రభుత్వ అనుమతులు రాగానే జొన్న పంట కొనుగోళ్లు ప్రారంభించాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్, తేమ కొలిచే యంత్రాలు, క్యాలీ పర్స్, తూకం యంత్రాలను సరఫరా చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌరసరఫరాల సమస్త సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలలో దళారులను నమ్మవద్దు: ఎమ్మెల్యే

సూర్య- బిక్కనూర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే పథకాలలో దళారులను నమ్మి మోసపోవద్దని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 16 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 46 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అవసరం ఉంటే లబ్ధిదారులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, మండల జనరల్ సెక్రెటరీ తిరుమలేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,యాదగిరి గౌడ్ నరేందర్ రెడ్డి,మెట్టు స్వామి, ఫైజాల్, లబ్ధిదారులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

## - మండల ప్రత్యేక అధికారిని ప్రమీల

**సూర్య నిజాంసాగర్**

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల ప్రత్యేక అధికారిని ప్రమీల అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పాఠశాల లో విద్యార్థుల హాజరు శాతాన్ని, రికార్డులను ఆమె పరిశీలించారు. తరగతి గదుల్లో వెళ్లి విద్యార్థు లతో ఆమె ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత



స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఆమె సూచించారు. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్, లావణ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి తుకారాం, తదితరులు ఉన్నారు.

# ఎస్ జి టి యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

**సూర్య- బాన్సువాడ**

నిజామాబాదులో జరగబోయే ఎస్ఎస్సి స్పాట్ వాల్యూయేషన్ కోసం స్పెషల్ అసిస్టెంట్లుగా ఎస్జిటి ఉపాధ్యాయులను కేటాయించినందున ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల విద్యా కార్యాలయం వద్ద శు క్రవారంనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ జి టి సంఘం కామారెడ్డి జిల్లా అసోసి యేట్ అధ్యక్షులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ స్పెషల్ అసిస్టె ంట్లుగా ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎంఈఓ అనుమతి లేకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు విధులు కేటాయించడం జరిగిందన్నారు.

గత కొన్ని రోజుల కిందట ఎస్ఎస్సి వార్షిక పరీక్షల ఇన్విజిలేషన్ విధులు నిర్వహించడం



జరిగిందన్నారు. వెంటనే ఎస్ఎస్సి స్పాట్ వాల్యూయేషన్ విధులకు ఎస్ జి టి ఉపాధ్యా యులను కేటాయించడం వల్ల ప్రాథమిక పాఠశాలలో బోధన కుంటుపడుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 09 నుంచి జరగబోయే సమ్మేటివ్ వార్షిక పరీక్షలకు మరింత అంతరా యం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ జి టి ఉపాధ్యాయుల అనుమతి లేకుండానేవిధులుకేటాయించడంవల్లఉపాధ్యాయు లు ఆందోళనలో ఉన్నారన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు టెన్త్ స్పాట్ వాల్యూషన్ విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధికారులు స్పందించి ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ స్పెషల్ అసిస్టెంట్లుగా కేటాయించిన విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బాన్సువాడ మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి వార్ హన్మాండ్లు, కోశాధికారి శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు సంజయ్,రవి,శ్రీకాంత్ రెడ్డి, నిఖిల్, భూమేష్,శ్రీకాంత్,సంపత్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బోధన్‌లో శ్రీ రామనవమి సందర్బంగా శాంతి కమిటీ సమావేశం

**సూర్య బోధన్**



రాబోయే శ్రీరామనవమి వేడుకల నేపథ్యంలో బోధన్ టిటిడి కళ్యాణ మండపంలో శాంతి కమిటీ సమా వేశం జరిగింది. సమావేశానికి ఏసీపీ శ్రీనివాస్, టౌన్ సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6న జరగబోయే రాముని కళ్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డీజేలు, శబ్ద ప్రయోగాలు నిషేధించబడినట్లు తెలియజేశారు. సున్నితమైన సన్నాయి చప్పుళ్లు మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. టౌన్ సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ, బోధన్ పట్టణంలో రామనవమిని ఘనంగా నిర్వహించేందుకు అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని, ఏవైనా అవాంఛనీయ చర్యలు కనిపించిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రూరల్ సీఐ విజయ్ బాబు మాట్లా డుతూ, పండుగలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకొని విజయ వంతం చేయాలని సూచించారు. సమావేశంలో బోధన్ శక్కర్ నగర్, ఎడపల్లి, రెంజల్ మండలాల శ్రీరామనవమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మురికి కాల్వలను శుభ్రం చేయాలి

### - డి ఎల్ పి ఓ

**సూర్య- బిక్కనూర్**



మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శు భ్రం చేయడం ద్వారా ఎలాంటి దోమల వృద్ధి ఉండదని, డి ఎల్ పి ఓ శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం మండల కేంద్రం లో కొనసాగుతున్న పారిశుద్ధ పనులను ఆయన పరిశీలించారు. రోడ్లకు ఇరువైపులా చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించా లని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. అంతకుముందు గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్నులు, నీటి పన్నులు సకాలంలో చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యనిర్వాహణా ధికారి మహేష్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు

## డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సమావేశం

**సూర్య బిచ్కుంద**




బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున జూనియర్ విద్యార్థిని విద్యార్థు లు సీనియర్ విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారని ప్రిన్సిపల్ కె. అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువు లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ఉన్నత లక్ష్యాల ను చేరుకుంటారని ఆశావాద దృక్పథంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని ప్రతి ఒక్కరు జీవితంలో రాణించాలనీ, ఉన్నత విద్యను అభ్యాసించాలని అన్నారు. కళాశాల తో పాటు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## రాజంపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో 16 మంది సీఎంఆర్ఎఫ్, 2 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది బాధితులకు భరోసా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం తనిఖీ

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారిని ప్రమీల శు క్రవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విద్యార్థుల హాజరు పట్టికను, హాజరు శాతాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థులు చిన్న పిల్లలు కావడంతో వారిలో ఇప్పటినుంచే మంచి క్రమశిక్షణను అలవాటు చేయాలన్నారు. ఈ బాల్య దశలో పిల్లలు నేర్చుకునే క్రమశిక్షణ వారికి భవిష్యత్తుకు పునాది లాంటిదని అన్నారు.. పిల్లలకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, మెను ప్రకారం విద్యార్థులకు గుడ్లు, భోజనం నాణ్యతగా అందించాలని అంగన్వాడి కార్యకర్త విజయలక్ష్మి కి సూచించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఏపీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శి తుకారాం, తదితరులు ఉన్నారు.

## -విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### -ప్రత్యేక అధికారి సురేందర్

**సూర్యలింగంపేట్**



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చాలని ప్రత్యేక అధికారి సురేందర్ అన్నా రు. ఆయన శుక్రవారం మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశా ల,మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో వంట రూమ్ లో ఉన్న కూరగాయలు, బియ్యం, ఇతర సరుకులు తనిఖీ చేసి వంట రూమ్ ను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్ రాములుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. తాజా కూరగాయలు తీసుకువచ్చి శుభ్రంగా వంట చేయాలన్నారు. వీరి వెంట ఎంపీడీవో నరేష్,ఏపిఎం చామంతుల శ్రీనివాస్, విద్యార్థులు అధ్యాపకులు ఉన్నారు.

### తెలంగాణ ప్రభుత్వం ద్వారా వీసా వృత్తి విద్య కోర్సులో శిక్షణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సెట్విన్ శిక్షణ కేంద్రం జిల్లా యోజన సేవల విభాగం గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ద్వారా క్రింద వివిధ వృత్తి విద్యా కోర్సులు శిక్షణ ఇవ్వనున్నట్లు టిటిఐ తెలంగాణ ప్రభుత్వం కోఆర్డినేటర్ సయ్యద్ మొయిజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. డి సి ఏ పి జి డి సి ఏ ట్రాలీ ఫోటోషాప్ జావా టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ బ్యూటిషన్ మగ్గం వర్క్ మరియు మెహంది కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతుంది ఉచిత స్టడీ మెటీరియల్ తో పాటు కోర్స్ కల్పిస్తామని తెలిపారు కోర్సు పూర్తి చేసిన తర్వాత సెట్విన్ ప్రభుత్వ సంస్థ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తుందని వివరాలు 73861 80456, 79891 59121 నంబర్ సంప్రదించాలని ఆయన సూచించారు.

### చలివేంద్రాన్ని ప్రారంభించిన మండల ప్రత్యేక అధికారిని ప్రమీల

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారిని ప్రమీల శుక్రవారం ప్రారంభించారు. వేసవి కాలం దృశ్య ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం కేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవికాలం ఉన్నన్ని రోజులు ఈ చలివేంద్రం కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి తుకారాం, ఏపీవో శివకుమార్, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నవదుర్గ చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**సూర్య -బాన్సువాడ**



బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో నవదుర్గ చికెన్ సెంటర్ ఆవరణలో చలివేంద్రం ఏర్పా టు చేశారు. చలివేంద్రాన్ని బాన్సువాడ చికెన్ సెంటర్ యూనియన్ మాజీ అధ్యక్షుడు, నవదుర్గ చికెన్ సెంటర్ యజమాని కోత్మీర్కర్ హుస్సేన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వందల సంఖ్యలో రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారని, వారికి చల్లటి మంచినీళ్లు అందించాలని చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్నారని, మండుటెండలో బాటసారులకు చల్లటి నీరు అందిస్తామన్నారు. ఉష్ణోగ్రతలు తగ్గేవరకు సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కిషన్ వాన్కార్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ నియామకాలపై

# భగ్గుమన్న విద్యార్థి సంఘాల నాయకులు

## – పోలీసులు విద్యార్థుల మధ్య వాగ్వివాదం

**సూర్యకామారెడ్డి టౌన్**

మెడికల్ కళాశాల ఉద్యోగం నియమాకాలు జరిగాయి అంటూ విద్యార్థి సంఘాలు బొగ్గుమన్నాయి శుక్రవారం బి డి ఎస్ ఎస్ ఐ జి వి ఎస్ బి వి ఎం సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని శుక్రవారం రోజున మెడికల్ కళాశాలను ముట్టడించారు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు కొద్దిసేపు పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకులకు మధ్య వాగ్నివా దం చోటుచేసుకుంది. విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు ఇంతకు వినాయక పొగ శాంతియు



తంగా నిరసన తెలుపుతామని చెప్పడంతో పోలీసులు అనుమతించారు. దీంతో మెడికల్ కళాశాల ముందు విద్యార్థి సంఘాల నాయకులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నియామకాలు చేపడుతున్నట్లు వారు ఆరోపించారు సరైన పోస్టులకు సరైన విద్య అర్హతలు ఉన్న విద్యార్థులను ఎంపిక చేయాలని దొడ్డిదారిన నియామకాలు చేపట్టే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు కళాశాల యజమాన్యం ఇప్పటికైనా స్పందించి అక్రమక నియమకాలను వెంటనే తొలగించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించి గల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జివిఎస్ బిివిఎం ఎస్ఎఫ్ఐ బీడీఎస్ఎస్ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

# సాధారణ పౌరున్ని సామాజిక పౌరుడుగా మార్చేదే సాహిత్య అధ్యయనం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలకామారెడ్డి సమావేశ మందిరంలో ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో త్రో ద లెన్స్ ఆఫ్లిట్రేచర్ – ఏ విజినరీ జర్నీ ఇన్ రీడింగ్అనే అంశం పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షత స్థానం నుంచి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ సాహిత్య అధ్యయనం ద్వారా ప్రపంచాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవచ్చు అని, పాఠకుడికి, సామాజిక బాధ్యత అర్థం అవుతుందని,విద్య తోనే చదువు, సంస్కారం,





సంస్కృతి అలవార్తయని, గతం, వర్తమానం, భవిష్యత్తుల అధ్యయనం మానవ వికాస చరిత్ర అధ్యయనానికి దోహదపడుతుందని, విద్యార్థుల్లో సృజనాత్మకత, సమయస్ఫూర్తి, ఆలోచనలలో స్పష్టత వస్తుందని అని అన్నారు.ముఖ్య అతిథి, రిసోర్స్ పర్సన్ గా హాజరైన తెలంగాణ యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ కే.యా రమణాచారి మరియు బోర్డ్ ఆఫ్ ఇంగ్లీష్ చైర్ పర్సన్ డాక్టర్ పి. సమత ఆంగ్ల సాహిత్యం పై విశ్లేషణాత్మక వివరణ ఇస్తూ ఆంగ్ల భాష, సాహిత్యం, వర్తమాన వ్యవహారాలు,ఎలక్ట్రానిక్ వనరులు తదితర విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే ఆంగ్ల ప్రావిణ్యత తప్పనిసరి అని,ఇంగ్లీష్ భాష నైపుణ్యాల పై పట్టు సాధించినప్పుడే ఉన్నత ఉద్యోగాలు పొందవచ్చు అని అన్నారు. ఆంగ్ల అధ్యాపకురాలు ఫర్వీన్ ఫాతిమా ఆంగ్ల సాహిత్యం పై స్వాగత ఉపన్యాసం చేశారు. అనంతరం ముఖ్య అతిథులను కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి. విశ్వప్రసాద్,ఐక్యు ఏసి సమన్వయకర్త అంకం జయప్రకాష్ హిందీవిభాగధిపతి డాక్టర్ జి. శ్రీనివాస్ రావు, డాక్టర్ దినకర్ చిన్న, ఆంగ్లఅధ్యాపకులు అఫ్రీన్ ఫాతిమా, ఆర్. ప్రభాకర్ గౌడ్, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

---

## పలు గ్రామాల్లో కాంగ్రెస్ పాదయాత్ర

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం అక్లూర్, కొత్తపల్లి, వాడి, మోతే, రామన్నపేట, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంహి దాన్ పాద యాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి ప్రారంభించారు. పార్లమెంట్లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఇట్టి కార్యక్రమాలను గ్రామ గ్రామాన ప్రజలకు చేరువయ్యేల చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారా చంద్రమోహన్, వేల్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు భూమారెడ్డి, గంగావళి రాజేందర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## తారు రోడ్డు పనులు ప్రారంభోత్సవం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రం నుండి పచ్చల నడుకుడ గ్రామం వరకు డబుల్ రోడ్డు తారు పనులను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఇన్ని రోజులుగా రోడ్డు గుంతల మయం అయినందున ఇట్టి విషయాన్ని ముత్యాల సునీల్ రెడ్డికి విన్నవించగా వారు నిధులను మంజూరు చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, బొంబాయి గంగాధర్, మండల మహిళా అధ్యక్షురాలు స్వరూప, ఇంద్ర గౌడ్, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ రమణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దు

**సూర్య రెంజల్**

రైతులు ఆరుగాలం పండించిన పంటను దళారులకు విక్రయించి, మోసపోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ సూచిం చారు. శుక్రవారం మండలంలోని బాగేపల్లి లో మండల మహిళా సమైక సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులకు మద్దతు ధరను కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. మహిళా సమైక్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో గ్రామాలలోని రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. మద్దతు ధరను ఏ గ్రేట్ రకానికి 2320 రూపాయలు సన్న రకానికి 2300 రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కొనుగోలు చేసిన వడ్లకు బోనస్ ను కూడా ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్,సాయ రెడ్డి, సిహెచ్ రాములు, జావిద్దోద్దీన్, ధనుంజయ్, ఓడ్డెక్క మోహన్, ఇందిరా రెడ్డి, సాయిలు, లక్ష్మణ్, సాయిబాబా గౌడ్, అనిల్, సాయినాథ్, ఐకెపి సీసీలు శివకుమార్, సిఏ ఇంద్ర, మహిళా సంఘాల సభ్యురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రం తనిఖీ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని మండల పంచాయతీ ఆఫీసర్ సాయిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి వస్తున్న పిల్లలు హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు సరైన సమయానికి పోష పోషక ఆహారాలు అందిస్తున్నార విషయం అడిగి తెలుసుకున్నారు. ఇతనికి నిర్వహించే క్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు గర్భిణీ స్త్రీలు తదితరులు ఉన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారిని ప్రమీల

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మండల ప్రత్యేక అధికారిని ప్రమీల శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. కూలీలకు ఎండ తీవ్రత దృశ్య నీడ కోసం చేసిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. కూలిచేసిన పని దినాలకు డబ్బులు సకాలంలో వస్తున్నాయా లేదా అని ఆమె ఉపాధి హామీ పనిచేసే వారిని అడిగి తెలుసుకున్నారు. పనిచేసే చోట తాగునీటిని, ఫస్ట్ఎయిడ్ కీట్ ను అందుబాటులో ఉంచాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఉపాధి హామీ ఎపిఓ శివకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎలుపతి సాయిలు, పంచాయతీ కార్యదర్శి తుకారాం, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.



## త్రాగునీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### -ప్రత్యేక అధికారి సురేందర్

**సూర్యలింగంపేట్**

ఎండలు తీవ్రమైనందున గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి సురేందర్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ లేబర్ పెంచుతు ప్రతి గ్రామంలో గ్రామానికి 5 ఫామ్ ఫండ్ నిర్మించాలన్నారు.గ్రామాల్లో ఎప్పటి కప్పుడు మురికి కాలువలు తీయించా లన్నారు.గ్రామంలో అవసరమైన వారు స్టోర్ ఫీట్స్ నిర్మించుకోవాలని తెలిపారు.రాజీ యువ వికాస్ స్కీం పై గ్రామాల్లో ఉన్న నిరుద్యోగులకు దరఖాస్తు చేసుకునేల అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరి, ఏపీఎం చామంతుల శ్రీనివాస్,ఏపీవో నరేందర్, ఈసీ ముస్త్యాల పెద్ద రాజు,టెక్నికల్ అసిస్టెంట్లు వినోద్,గణేష్ వివిధ గ్రామాల కార్యదర్శులు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి**

బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి ఉత్సవాలు నేడు అనగా శనివారం రోజున ఉదయం 10 గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం లో అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. ఈ మేరకు మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి ఉత్సవాలు ఈనెల ఐదున ఉదయం 10 గంటలకు ఆయా జిల్లాలకు సంబంధించిన మున్సిపల్ కార్యాలయాలలో కామారెడ్డి నందు అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. జిల్లాలోని ఎస్సీ భోజన మరియు వివిధ సంఘాల నాయకులు సభ్యులు జిల్లా ప్రజలు సకాలంలో హాజరై జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని ఈ ప్రకటన ద్వారా మున్సిపల్ అధికారులు కోరుతున్నారు కావున సకాలంలో సంబంధిత సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.



## చలివేంద్రం ప్రారంభం

**సూర్య బాల్కొండ /ముప్కాల్**


ముప్కాల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఉదయం గాంధీ చౌక్ వద్ద మండల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి చేతుల మీదుగా చలివేంద్రంను ప్రారంభి ంచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ప్రారంభించడం జరిగిందని అన్నారు. స్థానిక మండల వాసులు చలివేంద్రం ప్రారంభం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ ఆనంద్, ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, స్థానిక పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ద రమేష్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ముగిసిన పాదయాత్ర

## - పాల్గొన్న సునీల్ కుమార్ రెడ్డి

**సూర్య బాల్కొండ /ముప్కాల్:**
జై బాపూజీ, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు ఉదయం మండలంలోని వెంచిర్యాల గ్రామంలో తోటి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ప్రారంభించిన పాదయాత్ర శుక్రవారం రోజు సాయంత్రం ముగిసింది. మండలంలోని ఆయా గ్రామాల్లో పాదయాత్ర కొనసాగుతూ మండల కేంద్రంలో మార్కెట్ యార్డు వద్దకు చేరుకోగానే ముగిసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులో పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ప్రజలకు సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయ



పౌరుడుపై ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ఎదుర్కొని ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని ఆయన ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కోరారు. మన రాజ్యాంగాన్ని కాపాడుకుంద మంటూ, అహింస, శాంతి సిద్ధాంతాలను ఒకవైపు, మరోవైపు జాతిపిత మహాత్మ గాంధీ సిద్ధాంతాలను సైతం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని గుర్తుచేశారు. అందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో 'ఉద్యమ కార్యాచరణ' ను ఏఐసీసీ అగ్రనాయకత్వం రూపొందించింద న్నారు. 130 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5,97,608 గ్రామాల్లో మరియు 7,933 పట్టణాల్లో నివసిస్తూ భిన్నత్వంలో ఏకత్వంతో కూడన భారతదేశ నిర్మాణానికి కోటానుకోట్ల సంఖ్యలో దృఢ నిశ్చయంతో జీవితాలను కొనసాగిస్తున్న భారతీయులను ఏకం చేయడానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు, యువజన సంఘం నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు

**సూర్య రెంజల్**
మండలంలోని నీలా క్యాంప్ గ్రామానికి చెందిన స్నేహ సొసైటీ కరస్పాండెంట్ సిద్దయ్య హనుమాన్ మాలదార స్వాములకు భిక్ష ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం స్వగృహంలో హనుమాన్ మాలదార స్వాములకు భిక్ష ఏర్పాటు చేపట్టాక, సీతారామచంద్ర మూర్తులకు కళ్యాణ మహోత్సవాన్ని మరియు హనుమంతునికి అభిషేకాలను చేపట్టారు. గ్రామంలోని హనుమాన్ మందిరానికి వెళ్లి సింధూరాన్ని ఎక్కించి పూజ కార్యక్రమాలను హనుమాన్ స్వాముల భజన కీర్తనలు మధ్య ఘనంగా చేపట్టారు. హనుమాన్ స్వాములకు భిక్ష ను సిద్దయ్య-జ్యోతి దంపతులు వారి కుమార్తె డాక్టర్ కిరణ్మయి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల హనుమాన్ స్వాములు, గ్రామస్తులు, స్నేహ సొసైటీ చిన్నారులు, బృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి

**సూర్య- బిక్కనూర్**



గ్రామ నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని డి ఎల్ పి ఓ శ్రీనివాస్ నర్సరీ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పెంచుతున్న మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మొక్కలు ఎండిపోకుండా చూడాలని చెప్పారు. అనంతరం గ్రామ కంపోస్ట్ షెడ్డును పరిశీలించారు. తడి పొడి చెత్తను సేంద్రీయ ఎరువులుగా మార్చి రైతులకు విక్రయించాలని, తద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు

## విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి

### - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి చెందిన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మెల్ల కుంట తండా గ్రామానికి చెందిన పశువుల కాపరి లక్ష్మణ్ ప్రతిరోజు మాదిరిగా పశువులను మేతకు తీసుకెళ్లగా గ్రామ శివారు పరిధిలోని ఎస్.ఎస్2 ట్రాన్స్ఫార్మర్ వద్ద పశువులు మేత మేస్తుండగా ఒక ఆవు మేతమేస్తున్న క్రమంలో ఎస్.ఎస్ 2 ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న ఎర్త్ వైర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు పశువుల కాపరి లక్ష్మణ్ తెలిపారు. ఆవును 50 వేల రూపాయలకు ఇటీవల ఖరీదు చేశానని ఆయన తెలిపారు. విద్యుత్ అధికారులు ఎస్ఎస్ 2 ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడం వల్లే తనఆవు మృతి చెందిందని లక్ష్మణ్ ఆరోపించాడు. తనకు తీవ్ర నష్టం వాటిలిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విద్యుత్ అధికారులు స్పందించి ఇకమీదట మూగజీవులు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురికాకుండా ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఎమ్మెల్యే మదన్మోహన్ చొరవతో**

## నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు

### - హర్షం వ్యక్తం చేసిన వెల్లుట్ల గ్రామస్తులు

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం పై నుండి భవనానికి తాకుతూ విద్యుత్ తీగలు వెళు తున్నాయి. ఈ విషయం పై స్థానిక కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు పాఠశాల భవనానికి తాకుతూ వెళ్తున్న విద్యుత్ తీగలకు ప్రత్యేక స్తంభాన్ని ఏర్పాటు చేసి, భవనానికి తీగలు తాగకుండా సమస్యను పరిష్కరించారు. చాలా రోజుల నుండి ఉన్న సమస్యను ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో సమస్య పరిష్కారమైనందున వెల్లుట్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## ఆలయం చుట్టు పిచ్చి మొక్కలు తొలగింపు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రం లోని రామాలయం మందిరం పరిసర ప్రాంతంలో శు క్రవారం శుభ్రం చేయించినట్లు ఎంపీవో మలహరి తెలిపారు. ఆదివారం నిర్వహించే శ్రీరామనవమి పురస్కరిం చుకొని మండల కేంద్రంలోని రామాలయం చుట్టు, గ్రామపంచా యతీ సిబ్బందితో చెత్తా చెదారం పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టామ న్నారు. వీరి వెంట పంచాయతీ ఈవో శ్రవణ్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఖాయ మేనా

**సూర్య కామారెడ్డి**



రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా నుంచి ప్రభుత్వ సలహాదారులు గా కొనసాగుతున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ కి మంత్రి పదవి దక్కడం ఖాయమని చర్చ జరుగుతుంది తాజాగా డిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్గ విస్తరణలో ఒక మైనార్టీ వ్యక్తి మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రకటన ఇటీవల మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కని ఎమ్మెల్సీ దక్కని ఉన్న మైనార్టీ నాయకుడు షబ్బీర్ అలీ మాత్రమే ఉన్నారని ఎమ్మెల్సీ దక్కని షబ్బీర్ అలీ నిరాశతో ఉన్నారని ఈ ప్రకటనతో షబ్బీర్ అలీ కి ఆశలు చిగురించా యి అని ఆయన అనుచరులకు మళ్ళీ ఆశలు చిగురించాయని దీనిపై ఉత్కంఠనులో కొన్ని ఉందని పలువూరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి జైలు శిక్ష

**సూర్య బాల్కొండ /ముప్కాల్:**
ముప్కాల్ పోలీసులు బుధవారం రోజు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనాలు నడిపిన ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన అనికేషి వెంకటేష్, నల్లూర్ గ్రామానికి చెందిన వయ్యా నిఖిల్ ల పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి శుక్రవారం రోజు ఆర్మూర్ కోర్టు నందు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా మెజిస్ట్రేట్ ఇద్దరికీ ఒక రోజు జైలు శిక్ష విధించనట్లు ఎస్ఐ రజినీకాంత్ విలేకరుల సమావేశంలో చెప్పారు. ముప్కాల్ మండల ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

**మౌలాన్ ఖేడ్ లో ఘనంగా**

## ముత్యాల పోచమ్మ ఆలయాలకు బోనాలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మౌలానే?డ్ గ్రామంలో శుక్రవారం ఘనంగా బోనాలు సంబరాలు జరుపు కున్నారు గ్రామంలో ఉదయం నుండే మహిళలు యువతులు అందంగా ముస్తాబై కొత్త కుండను అలంకరించి బోనంగా సిద్ధం చేశారు అనంతరం గ్రామంలో మహిళలు డప్పు చప్పులతో బోనాలు తలపై పెట్టుకుని పోచమ్మ, దుర్గమ్మ, నల్ల పోచమ్మ, ఆలయాలకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు పెట్టిన మహిళలు ముత్యాల పోచమ్మ తల్లికి జై అమ్మ చల్లగ చూడు , పంటలు బాగా పండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని నినాదాలు చేస్తూ పూనకాలు పోనీ ఆడుతూ పాడుతూ అమ్మవారి ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని యువతీ యువకులు, అంబేద్కర్ యూత్, భవన నిర్మాణ కార్మిక సంఘం తో పాటు పలు యువజన సంఘాలు పాల్గొన్నారు

## పౌరకు బయలుదేరిన దుర్గామాత సేవాలాల్ సాములు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్ తండా గ్రామానికి చెందిన దుర్గామాత సేవాలాల్ స్వాములు శుక్రవారం పౌరా బయలుదేరారు. 41 రోజులు ఉపవాస దీక్షలో ఉన్న సేవలాల్ స్వాములు మహారాష్ట్రలోని గల పౌరలో ఉన్న జగదాంబ దేవి సేవలాల్ మహారాజ్ మందిరాలను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేయనున్నమన్నారు. పౌర బయలుదేరిన వారు బలరాం నాయక్,తాండవాసులు, దశరథ్ నాయక్,కార్బారి సామల,దేవి సింగ్,తో పాటు 45 మంది సేవలాల్ భక్తులతో పాటు 155 మంది తాండవాసులు బయలుదేరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి


**సూర్య, నాగిరెడ్డిపేట్,**
మండలంలోని జలాల్ పూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గుర్ల విమల భర్త, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్ల లక్ష్మయ్య బుధవారం సాయం త్రం అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, పలువురు నాయకు లతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యంతో ఉండాలని సూచించారు. పిఏసిఎస్ డైరెక్టర్ సిద్ధిరాంరెడ్డి, సత్యం, నాగరాజ్, బాలాగౌడ్, ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

# ఇందూర్ పట్టణ అభివృద్ధికి సానుకూలంగా స్పందించిన

## - ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఐఏఎస్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఢిల్లీ నిర్మాణ్ భవన్ లోని కేంద్ర గృహనిర్మాణ & పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి కటికితల శ్రీనివాస్ ఐఏఎస్ ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇందూర్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నగర సుందరీకరణ, రోడ్స్, పార్క్స్ వంటి నిర్మాణాల అంశాలను చర్చించినట్లు తెలియజేసారు.



దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధానకార్యదర్శి కటికితల శ్రీనివాస్ ఐఏఎస్ ఇందూర్ జిల్లా అభివృద్ధికి కావలిసిన సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేసారన్నారు.ఇందూర్ అర్బన్ నియోజకవర్గన్ని స్మార్ట్ సిటీ మాదిరిగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎంపీ అరవింద్ ధర్మపురి సహకారంతో ఇందూర్ అర్బన్ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు వచ్చేల కృషి చేస్తానని అని తెలియజేసారు చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మొరెపల్లి సత్యనారాయణ,జ్యోతి & లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

---

### అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి

# వ్యక్తి మరణానికి కారణమైన నిందితునికి 9 నెలల జైలు శిక్ష 1500/- జరిమానా

## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి**

అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన ఆటో డ్రైవర్ బోయిన స్వామి ఒక వ్యక్తి మృతికి కారణమైనందుకు శుక్రవారం రోజున అతడు చేసిన యాక్సిడెంట్ పై కోర్టు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ప్రియాసి దారులు జన్నగోని పోట్ల శ్రీనివాస్ గౌడ్ తన చిన్ననాయన పోట్ల ముత్త గౌడ్ తండ్రి సిద్ధ గౌడ్ (మృతుడు ) మండల కేంద్రంలో కిరాయి ఉంటున్న తన ఇంటి నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో నిందితుడు బోధిని స్వామి ఆటోను అతివేగంగా జాగ్రత్తగా నడిపించుకుంటూ రోడ్డు దాటుతున్న ముత్తా గౌడ్ ను ఢీకొట్టడంతో మృతునితలకు కాళ్లకు చేతులకు బలమైన గాయాలు అయినందున వెంటనే కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించగా



మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు నిందితుడు ఆటో అతివేగంగా అజాత అజాగ్రత్తగా నడిపిన మరణానికి కారణమైన బోయిన స్వామి పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అప్పటి బిక్నూర్ ఎస్సై రాజు ఫిర్యా దు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని పరిశోధన ప్రారంభించడం జరిగింది . ఈ విషయమై సాక్షులను విచారించి సరైన సమాచారం సేకరించి నేరస్తులపై కోర్టు యందు ఉపయోగపత్రం వేయడం జరిగింది కేసులో సాక్షులను విచారించి సాక్షి గాల్లను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగిందని కామారెడ్డి గౌరవ అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి శ్రీమతి బి దీక్ష ఈరోజు తీర్పు ఇవ్వడం జరిగింది . ఈ కేసు సరైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి భిక్కనూర్ ఎస్సై ఎల్ రాజు పోలీసుల తరఫున వాదనలు వినిపించిన పిపి అశోక్ శివరాం నాయక్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి ప్రస్తుత సీఐ ఎం సంపత్ కుమార్ ఎస్సై ఆంజనేయులు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై మురళి కోర్టు కానిస్టేబుల్ రాజు శేఖర్ గౌడ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

---


### ప్రతి మనిషికి పదవి విరమణ తప్పదు

### అదనపు కలెక్టర్ చందర్ రాథోడ్ ఘనంగా పదవీ విరమణ వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక బృందావన్ గార్డెన్స్ లో శుక్రవారం రోజున ఇంద్రాణి కిషన్ రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ చందర్ పాల్గొని ఆయనను సన్మానించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పదవి విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలని ఇప్పటివరకు చేసిన ప్రభుత్వ సేవ ఎంతో ఉన్నతమైనదని ఈ అవకాశం అందరికీ రాదని ఎన్నో జన్మల పుణ్యం చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని ఆ ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి అధికారుల మెప్పు పొంది తన సర్వీసు పూర్తి చేసుకుని దిగ్విజయంగా పదవి విరమణ చేస్తున్న శ్రీమతి ఇంద్రాణి కిషన్ రావు అభినందనలు తెలియజేస్తున్నాను. ఇకముందు పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిట్టు వెంకట్రావు,అంబీర్ మనోహర్, ప్రభాకర్,,చిన్నోళ్ల రజనీకాంత్, చిన్నోల్ల రాము,కంటలే రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు




---

### పోల్కంపేటలో నివాసపు పెంకుటిల్లు దగ్ధం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో నివాసపు పెంకుటిల్లు ప్రమాదవశత్తు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామానికి చెందిన చాకలి బాలవ్వ,చాకలి భూమయ్యల పెంకుటిల్లు గురువారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ప్రమాదవశాత్తు కాలిపోయిందని అన్నారు.చాకలి బాలవ్వ,చాకలి భూమయ్యలు బ్రతుకుతెరువు నిమిత్తం కామారెడ్డి వెళ్లి జీవిస్తుండగా అప్పుడప్పుడు ఇంటికి వచ్చి పోతారన్నారని అన్నారు.వారికి ఫోన్ లో సమాచారం ఇవ్వగా పోల్కంపేట వచ్చారన్నారు.ఈ ప్రమాదంలో విలువైన టేకు ఆసాలు ఖాళీ బూడిద అయినవయని పేర్కొన్నారు.చుట్టుపక్కల వారు ఎల్లారెడ్డి ఫైర్ ఇంజన్ వారికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను అదుపు చేశారు.లేకుంటే కాలనీ తగలబడి పెద్ద ప్రమాదమే జరిగేదన్నారు.సంఘటన స్థలానికి రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ వెళ్లి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని పంచనామ నిర్వహించారు. సుమారుగా 30 వేల ఆస్తి నష్టం జరిగినట్లు వెల్లడించారు.

### పలు గ్రామాల్లో కాంగ్రెస్ పాదయాత్ర

**సూర్య వెల్పూర్**

వేల్పూర్ మండలం అక్లూర్, కొత్తపల్లి, వాడి, మోతే, రామన్నపేట, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంహిా దాన్ పాదయాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి ప్రారంభించారు. పార్లమెంట్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఇట్టి కార్యక్రమాలను గ్రామ గ్రామన ప్రజలకు చేరువయ్యేల చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారా చంద్రమోహన్, వేల్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు భూమారెడ్డి, గంగావలి రాజేందర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

---

### సైబర్ క్రైమ్ మోసాలపై 47 వ వార్డులో ప్రజలకు అవగాహన

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకే సైబర్ క్రైమ్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న పోలీసులు. కామారెడ్డి జిల్లా SP రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రం లోని 47వ వార్డులో కామారెడ్డి పట్టణ CI చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పోలీసులు వార్డు ప్రజలకు నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాలపై మరియు IPL క్రికెట్ బెట్టింగ్ ల పైనా అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్, IPL క్రికెట్ బెట్టింగ్ ల వల్ల కలిగే నష్టాలను వార్డు ప్రజలకు, యువకులకు వివరిస్తున్న పోలీసులు నరేష్, గంగాప్రసాద్ తో పాటు పోలీస్ సిబ్బంది, ఈ కార్యక్రమంలో BRS పార్టీ సీనియర్ నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గుర్తుతెలియని మగ వ్యక్తి శవం లభ్యం

**సూర్య కామారెడ్డి క్రైమ్**



కామారెడ్డి పెద్ద చెరువులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ఆ వ్యక్తి వయసు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని, వ్యక్తి తెల్ల గడ్డం, బట్టలు చెరువు గట్టు పైన పెట్టి నీళ్లలో దూకి చనిపోయినట్లుగా కనబడుతున్నారు.ఇతని ప్యాంటు షర్టును పరిశీలించగా జగ్గర్ ట్రైలర్ మరియు అతని ఫోన్ నెంబర్ ఉందన్నారు. ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఈ కింది నెంబర్లకు సమాచారం అందించగలరు ఎస్సై రాజు తెలిపారు. ఇదెక్కి ఎవరికైనా తెలిసినచో 8712686150, కామారెడ్డి రూరల్ సిఐ 8712686148 సంప్రదించాలన్నారు.

### డీఎస్పీ ని కలిసిన కబడ్డి సీనియర్ సిండికేట్ సభ్యులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



డీఎస్పీని కలిసిన కబడ్డీ సీనియర్ సిండికేట్ సభ్యులు సదాశివ నగర్ ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్ రావు ను మర్యాదపూ ర్వకంగా కలిసినట్లు సదాశివ నగర్ మండలం కుప్రియల్ గ్రామానికి చెందిన కబడ్డీ సీనియర్ సిండికేట్ సభ్యులు ఎల్ఐసి గడిల భాస్కర్ తెలిపారు.గతంలో సదాశివ నగర్ మండలం లో విధులు నిర్వహించిన శ్రీనివాస్ రావు డిఎస్పీగా పదోన్నతి పొంది ఎల్లారెడ్డి కు వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిండికేట్ కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ఎం. శ్రీనివాస్ రెడ్డి ,ఎల్ఐసి భాస్కర్, ఏ.నర్సారెడ్డి ,ఎం. నర్సింలు, సిహెచ్ రాజు ఉన్నారు.

### జర్నలిస్ట్ కు ఆర్థిక సహాయం

**సూర్య- బాన్సువాడ**



బాన్సువాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దండు విజయ్ కుమార్ మూడు రోజుల క్రితం గుండెపోటుకు గురయ్యారు. నిజామాబాద్ లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు వాల్స్ బ్లాక్ కావడంతో వైద్యులు స్టెంట్స్ వేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు శుక్రవారం ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.జర్నలిస్ట్ మిత్రులు 30,500 ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు జర్నలిస్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బైరి సుధాకర్ గౌడ్, గంట చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్ట్ లు మల్లికార్జున్, సతీష్ గౌడ్, దాంగే గంగాధర్, ప్రవీణ్ కుమార్, ఎర్రవట్టి పోశిరాం తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

#### -ప్రత్యేక అధికారి సురేందర్

**సూర్య,లింగంపేట్**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చాలని ప్రత్యేక అధికారి సురేందర్ అన్నా రు.ఆయన శుక్రవారం మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశా ల,మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో వంట రూమ్ లో ఉన్న కూరగాయలు, బియ్యం, ఇతర సరుకులు తనిఖీ చేసి వంట రూమ్ ను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్ రాములుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు.తాజా కూరగాయలు తీసుకువచ్చి శుభ్రంగా వంట చేయాలన్నారు. వీరి వెంట ఎంపీడీఓ నరేష్,ఏపీఎం చామంతుల శ్రీనివాస్, విద్యార్థులు అధ్యాపకులు ఉన్నారు.